


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 621 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## పార్టీ కన్నా, పదవుల కన్నా నన్ను

# నమ్మిన ప్రజలే నాకు ముఖ్యం

**-పదవులు అలంకారం కాదు... బాధ్యత -ప్రజల దగ్గర తలదించుకునే పరిస్థితిని తీసుకురావొద్దు**

**-రాష్ట్రంలో శాంతిభద్రతల విఘాతానికి ప్రయత్నిస్తే సహించను -సంఘవిద్రోహులకు వైసీపీ కొమ్ము కాస్తోంది**

**-అధికారులకు మళ్లీ చెబుతున్నా వైసీపీ మళ్లీ రాదు-పిల్లలకు కులాలను అంటగట్టి రాజకీయం చేస్తున్నారు**

**-శ్రీ పొట్టి శ్రీరాములు పేరును పోలవరం ప్రాజెక్టుకు పెట్టాలి -పిఠాపురం నుంచి పార్టీ నిర్మాణ ప్రక్రియకు శ్రీకారం**

**-పదవి - బాధ్యత కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్**

మంగళగిరి, సింహగర్జన సంపాదకుడు డా సునీల్ కుమార్ యాండ్ర, డిసెంబర్ 22 : తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు దేశ సమగ్రత, రాష్ట్ర అభివృద్ధి కోసమే పని చేస్తాననీ, రాష్ట్రంలో శాంతిభద్రతలు బలంగా ఉంటూ, అరాచక మూకల ఆగడాలు ఆగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజల ముఖాల్లో సుఖసంతోషాలు నింపేందుకు ఎలాంటి నిర్ణయమైన, ఎన్ని రాజకీయ ఎత్తుగడలైనా వేస్తాను. నన్ను నమ్మి అతి పెద్ద బాధ్యత అప్పగించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాను. వారి దగ్గర తల దించుకునే పరిస్థితి ఎప్పుడు తెచ్చుకోను. నాతోపాటు జనసేన పార్టీ నుంచి ఎన్నిక అయిన వారు, నామినేటెడ్ పదవులు పొందిన వారు సైతం ప్రజల దగ్గర తలెత్తుకునేలా పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచించారు. మాజీ ముఖ్యమంత్రి ప్రతిసారీ బెదిరింపులకు దిగుతున్నారనీ, చంపేస్తాం అంటూ, మేమొస్తే అరెస్టులు చేస్తామంటూ బహిరంగంగా మాట్లాడటం ఓ తప్పుడు సంకేతమన్నారు. జనసేన పార్టీ నుంచి నామినేటెడ్ పదవులు పొందిన వారితో ప్రత్యేకంగా మంగళగిరి సీకే కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన 'పదవి-బాధ్యత' సమావేశంలో పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. పదవులు పొందిన వారితో బాధ్యతగా పనిచేస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్టీ కోసం మొదట నుంచి క్షేత్రస్థాయిలో కష్టపడిన వారికి, పోరాటాలు చేసిన వారికి తగిన గుర్తింపు ఇచ్చాం. నామినేటెడ్ పదవుల ఎంపికలో ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా చూశాం. కూటమిలో భాగంగా ఇప్పటి వరకు జనసేనకి రాష్ట్రం మొత్తం మీద 3,459 నామినేటెడ్ పదవులు లభించాయి. మరికొన్ని పదవులు త్వరలోనే భర్తీ అవుతాయి. ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యం ఇవ్వాలనేదే తన ఆకాంక్ష అన్నారు. పార్టీ కష్టకాలంలో మీరంతా నాకు దన్నుగా, పార్టీకి అండగా నిలిచారు. వారికి తగిన గౌరవం ఇవ్వడం సముచితం. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం చాలా తక్కువగా ఉంటుంది. కేవలం ప్రాంతీయత, ఎన్నికల కోణంలోనే పార్టీల ఆలోచన విధానం ఉంటుంది. దానికి విభిన్నంగా జాతీయ దృక్పథంతో ఆలోచించే ప్రాంతీయ పార్టీ ఉండాలని జనసేన పార్టీని స్థాపించాను. యువత గళానికి ఈ పార్టీ వేదిక కావాలని ఆకాంక్షించాను. జనసేన పార్టీ ఐడియాలజీ, సిద్ధాంతాలు బలమైనవి. పదిమందికీ ఉపయోగపడేవి.



2




# సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**-నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు**

**-ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ**

**-ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ**

నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. ఈ తీర్పును ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. దీంతో రాహుల్, సోనియా గాంధీతో పాటు ఈ కేసులోని ఇతరులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఏజేఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఏజేఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. అయితే ఈ వ్యవహారంలో సోనియా, రాహుల్, ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండేజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది.ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన వాటాదారులుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందారని ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది




# పార్టీ కన్నా, పదవుల కన్నా నన్ను నమ్మిన ప్రజలే నాకు ముఖ్యం

ఈ రోజు మన పార్టీకి 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఇంతమంది కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉన్నారంటే దానికి పవన్ కళ్యాణ్ ఒక్కడే కారణం కాదు. మనందరీ భావజాలం, పోరాటశక్తి, పోరాట పటిమ కారణం. రెండు మూడు కులాలతో కూర్చొని పార్టీని నడపలేం. అన్ని కులాలు కలిస్తేనే సమాజం. నేను ఏనాడు కులం కోసం పార్టీని పెట్టలేదు. నన్ను కులానికి పరిమితం చేసి మాట్లాడితే బాధగా ఉంటుంది. జనసేన పార్టీ మూల సూత్రాల్లో అంతర్లీనంగా చాలా పెద్ద భావజాలం ఉంది. భావితరాలకు ఉపయోగపడాలనే ఏడు సూత్రాలని ప్రతిపాదించాను.

**సామాజిక అవగాహన ముఖ్యం**

ప్రజాప్రతినిధులుగా రాజ్యాంగానికి కట్టుబడి పని చేస్తామని ప్రతిజ్ఞ చేసినపుడు భారతదేశానికి సంబంధించిన ప్రతి సమస్య మన సమస్యే అవుతుంది. ఉక్రెయిన్ యుద్ధం వల్ల మనకేంటీ అనుకోవద్దు. దాని వల్ల మన దగ్గర యూరియా ధరలు పెరిగిపోతున్నాయి. బంగ్లాదేశ్ ప్రజలు మనదేశంలోకి వలస వస్తే మనకేమవుతుంది అనుకోవద్దు. ఇక్కడ ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయి. ప్రతీ విషయము మనకు అవసరమే. అన్నీ తెలిస్తేనే దేని గురించైనా బలంగా మాట్లాడగలం. పదవి చిన్నదా? పెద్దదా? అనుకోకుండా జాగ్రత్తగా పని చేయండి. గతంలో పంచాయతీరాజ్ శాఖ పని ఎందరికి తెలుసు? కానీ ఇప్పుడు పంచాయతీరాజ్ శాఖ ఎలా పనిచేస్తోందనేది అందరికి తెలుస్తోంది. వ్యక్తే వ్యవస్థను నిర్మిస్తాడు. ఏ పదవి తక్కువ అనుకోవద్దు. ఏదీ ఎక్కువ అనుకోవద్దు.. నీటి సంఘాలు బాధ్యత సక్రమంగా నెరవేరిస్తే రైతుల కష్టాలు తెలుస్తాయి. ఉప ముఖ్యమంత్రి వరకు వస్తేనే చిన్న రోడ్డు సమస్య తీరుతుంది అంటే అక్కడ వ్యవస్థ ఫెయిల్ అయినట్లే. నా దగ్గరికి రాకుండానే పని పూర్తి కావాలి.

**-యువత కోపమే నక్సలిజం అయింది**

1970, 80 దశకాల్లో అప్పటి యువత వ్యవస్థలు, జరుగుతున్న అమానుషాలను చూసి నక్సలైట్లుగా మారారు. అడవుల బాట పట్టి, అక్కడి నుంచి తిరుగుబాటు మొదలుపెట్టారు. ఇప్పుడు కూడా మన ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకుడు బలం అవుతున్నాడు. ప్రజల కోసం పనిచేయాల్సిన వ్యవస్థలు నాశనం అవుతున్నాయి. ఒకరి చెప్పుచేతల్లోకి వెళ్లిపోతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ మనమే చంపేస్తున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో సాయుధ ఉద్యమాన్ని కగార్ ఆపరేషన్ రూపంలో ఆపొచ్చు కానీ.. వ్యవస్థలపై ఉన్న కోపం మాత్రం ఎక్కడికీ పోదు. అది మరో రూపం తీసుకోవచ్చు. వ్యవస్థలను బతికించినపుడే ప్రజల బాధ, ఆవేదన తీరుతాయి. రాష్ట్రంలో నాశనమైన వ్యవస్థలకు జీవం పోయాలి. వాటి పని అవి బలంగా చేసేలా చూడాలి. అప్పుడు సమాజంలో కోపం కాకుండా, గౌరవం పెరుగుతుంది. యువతలో భవిష్యత్తు గురించి ఆశలు చిగురిస్తాయి. త్యాగాలు చేసిన వారిని, పార్టీ కోసం కష్టపడిన వారిని మనం గుర్తించాలి. భాషాప్రయుక్త రాష్ట్రాలు తెచ్చిన మహానుభావుడు, తెలుగువారి కోసం కడదాకా పోరాడిన యోధుడు శ్రీ పొట్టి శ్రీరాములు. అలాంటి వారికి మనం గౌరవం ఇవ్వాలి. మొన్నటి వాటర్ గ్రిడ్ పథకానికి అమరజీవి జలధార అని పేరు పెడితే వైశ్య కులం కోసం పెట్టామని కొందరు మాట్లాడుతారు. అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ ని స్మరిస్తే కొన్ని కులాలకే ఆయనను పరిమితం చేస్తారు. జాతి నాయకులకు కులాలతో ముడిపెట్టడం ఏంటీ? వారంతా అందరి గుండెల్లో ఉంటారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం బలిదానం చేసిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు పేరును పోలవరం ప్రాజెక్టుకి పెట్టాలని నా ఆలోచన. అది కుదురుతుందో లేదో నాకు తెలిదు కానీ నా కోరిక మాత్రం అదే. దీనిపై కచ్చితంగా క్యాబినెట్ లో చర్చిస్తాను.

కేబినెట్ లో కూడా పర్యాటకం మీద ఓ కమిటీ వేశారు. దానికి ఛైర్మన్ గా వేశారు. ప్రాథమికంగా పర్యాటకం అభివృద్ధి చేయాలంటే శాంతి భద్రతలు ప్రధానం. ఢిల్లీ నుంచి బైక్ రైడ్ చేస్తూ వచ్చిన ఓ యువతి శ్రీశైలం వెళ్తే కాటేజ్ ఇవ్వలేదు. ఒంటరి ఆడపిల్లలకు ఇవ్వం అని చెప్పారు. అది పాలసీ అని చెప్పారు. అది నా దృష్టికి వచ్చింది. అయితే తర్వాత వారిని గౌరవించి దర్శనం చేయించి పంపాను. అతిథులను గౌరవించి పంపాలి. పర్యాటకంలో కొన్ని మార్పులు రావాలి. ముఖ్యంగా సేఫ్టీ టూరిజం పాలసీ రావాలి అని బలంగా చెప్పాను. టూరిజం అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో బలమైన శాంతిభద్రతలు ఉండాలి. ప్రతిసారి 15 సంవత్సరాలు కూటమి ఉండాలి అంటాను అంటే ఎవర్నో తగ్గించాలి.. పెంచాలి అని కాదు. మొదట రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసిన తర్వాత.. ఏం జరుగుతుందో చూద్దాం.

**-వైసీపీ... రౌడీల సమూహం**

ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ పాలసీల గురించి మాట్లాడితేనే అది రాజకీయ పార్టీ అవుతుంది. కానీ వైసీపీ నాయకులు మేము రాగానే అరెస్టులు చేస్తాం.. చంపుతాం అని బెదిరిస్తున్నారు. వారిని చూస్తే రౌడీల సమూహంలా అనిపిస్తుంది. నాకు ఎవరితోనూ వ్యక్తిగత శత్రుత్వం ఉండదు. ఆ పార్టీ విధివిధానాలు ప్రజలకు ఇబ్బందిగా ఉంటే మాత్రం నేను గొడవపెట్టుకుంటాను. నా పోరాటం కూడా రాజ్యాంగ పరిధిలోనే ఉంటుంది. చివరి దశలో మాత్రమే గొడవ పెట్టుకుంటాం. ఆ గొడవ చాలా తీవ్రంగా ఉంటుంది. అది నా చివరి అస్త్రం. వాళ్లు సయోధ్యగా మాట్లాడితే నేను శాంతంగా ఉంటాను. వైసీపీ మళ్లీ వస్తే అనే భయం కొంతమంది అధికారుల్లో ఉంది. వాళ్లకు చెబుతున్నాను... వైసీపీ మళ్లీ రాదు. తెనాలిలో గంజాయి తాగిన రౌడీలను పోలీసులు కొడితే న్యాయవ్యవస్థను అడ్డం పెట్టుకొని వైసీపీ నాయకులు రౌడీలకు మద్దతుగా వెళ్లారు. పోలీసులు వీరి చర్యలకు భయపడ్డారు. ఏదైనా చేస్తే వీళ్లు మళ్లీ అసాంఘిక శక్తులకు మద్దతుగా వెళ్తారు. కేసులు వేస్తారని భయపడుతున్నారు. క్రిమినల్ ను దెబ్బ కొట్టకూడదు అంటే నేరాలు ఎక్కడ ఆగుతాయి..? ఓ కుటుంబం బయటకు వస్తే వారిని ఎవరైనా ఏడిపిస్తే ఎవరికి చెప్పుకుంటారు. పోలీసులు పని పోలీసులు చేసేలా వారికి అండగా నిలబడదాం. ఐఏఎస్, ఐపీఎస్ లకు కూడా భయాలున్నాయి. రాజకీయ నాయకులు వ్యవస్థలను చంపేశారు. నాయకులు ప్రైవేటు సెటిల్మెంట్ లు చేయకండి. న్యాయం వైపు నిలబడండి. భూ పంచాయతీలు లాంటివి అసలు చేయకండి. సామాన్యుడి న్యాయం, ధర్మం అందేలా పనిచేయండి.

**పిల్లల మధ్య కులాల ప్రస్తావన ఎందుకు?**

కొంతమంది కులాల మధ్య చిచ్చుపెట్టాలని ప్రయత్నిస్తున్నారు. పిఠాపురంలో స్కూల్లో చదువుకునే పిల్లలను సామాజిక వర్గాలుగా విడగొట్టారు. చిన్న పిల్లల మధ్య గొడవలను సామాజికవర్గాల మధ్య గొడవలుగా చిత్రీకరించడం చూసి జనాలు ఇలా తయారయ్యారేంటి అని భయపడ్డాను. పిల్లలకు కులం ఎందుకు..? అందరికీ ఒకే స్కూలు ఉండాలి అని కోరుకునేవాడిని. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు అని పెడతారు. ఒక్కో కులానికి ఒక్కో ప్రత్యేక వసతి గృహం ఎందుకు..? అందరికీ ఒకటే వసతి గృహం ఉండాలి. కుల నిర్మూలనకు ఇక్కడ నుంచే అడుగు పడాలి. పిల్లలు మాట్లాడుకునే మాటలను రాజకీయం చేస్తే సమాజం విచ్ఛిన్నం అయిపోతుంది. పిల్లల మధ్య కులం అనే భావజాలం తీసుకొచ్చే చర్యలను నివారించాలి. దీనిపై క్యాబినెట్ లో చర్చించి.. అందరికీ ఒకే స్కూలు, వసతిగదులు ఉండేలా ఓ ప్రయత్నం చేస్తా. మన మీద ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు అండగా నిలబడకపోతే వారి ముందు తల దించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. నేను అలా తల దించుకోవడానికి సిద్ధంగా లేను. ప్రజల ఆకాంక్షలే నాకు ముఖ్యం. పార్టీ కంటే కూడా సగటు ప్రజల భద్రత నాకు చాలా ముఖ్యం. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా పోలీసుల ఆధీనంలోకి రావాలి. నేను రెండు చేతులు జోడించి చెబుతున్నా... మీ అధికారాన్ని దుర్వినియోగం చేయకండి. నేను నా అధికారాన్ని ఎప్పుడు దుర్వినియోగం చేయను. మీరు మీ అధికారాన్ని దుర్వినియోగం చేస్తే చూస్తూ ఊరుకోను. గత ప్రభుత్వానికి భిన్నంగా మనం పనిచేసి శభాష్ అనిపించుకోవాలి.

**-పిఠాపురం నమూనా**

పార్టీకి బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు లేవని మాట్లాడారు. మొదట పార్టీ విజయవంతంగా నడవాలి. రాత్రికి రాత్రి కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అయిపోయినట్లు జనసేన పార్టీకి కుదరదు. ఇక్కడ పార్టీని మనమే నడపాలి. కిందిస్థాయిని, పైస్థాయిని బలోపేతం చేసుకోవాలి. అన్ని సమస్యలు తీర్చాలి. మన పంట మనమే పండించుకోవాలి. మన తిండి మనమే తినాలి. వాళ్ల తండ్రులు సీఎంలు కాబట్టి అన్ని చెల్లుబాటు అవుతాయి. మనకు అలా కుదరదు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీ నిర్మాణానికి ఓ నమూనా మొదలుపెట్టాను. 53 గ్రామాల్లో 51 గ్రామాలకు అన్ని గ్రామ కమిటీలు, బూత్ కమిటీలను ప్రజాస్వామ్యయుతంగా నియమించాం. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన వారిని కూర్చొబెట్టి మాట్లాడి నిర్ణయించాం. దీన్ని అన్ని నియోజకవర్గాల్లో



పారదర్శకంగా చేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి అనుకుంటున్న వారికి స్థానిక సంస్థల విధులు, సేవలు తెలియాలి. అవగాహన పెరగాలి. పార్టీ సభ్యత్వం డ్రైవ్ త్వరలో చేయబోతున్నాం. మెంబర్షిప్ చాలా కీలకం. మొదట పిఠాపురంలో మొదలుపెట్టబోతున్నాం. తర్వాత మార్చి లోపు రాష్ట్రమంతటా పూర్తయ్యేలా సహకరించాలి.

**జెన్ %ఓ% థీమ్ తో ఆవిర్భావ దినోత్సవం**

వచ్చే ఏడాది మార్చి 14వ తేదీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జెన్ %ఓ% థీమ్ తో జరపాలని భావిస్తున్నాం. భవిష్యత్తు తరాలను ఉత్తేజపరిచేలా, జనసేన పార్టీ ఆశయాలు, విజన్ వారికి చేరేలా ఈ కార్యక్రమం ఉంటుంది. కూటమిలో భవిష్యత్తులోనూ కొన్ని సర్దుబాట్లు, ఇబ్బందులు తప్పవు. దానికి ముందుగానే మానసికంగా సంసిద్ధం అవండి. దాన్ని అధిగమించి మీ నాయకత్వాన్ని ఎంత పదునుగా మార్చుకుంటారు అనేది మీ చేతుల్లో ఉంది. నాయకత్వం అంటే కేవలం గొడవ పెట్టుకునేది కాదు. ప్రజల్ని ఒప్పించేవాడు, అందర్ని ఏకతాటి పైకి తెచ్చేవాడు నాయకుడు అవుతాడు. పదవి అలంకారం కాదు.. బాధ్యత అని నిరూపించండి. పదవిలో ఓ మనిషికి సాయం చేసిన తృప్తి ఉండాలి. నిబద్ధతగా, నిలకడగా ఉంటే కచ్చితంగా మంచి జరుగుతుంది. సమష్టిగా పనిచేసి.. పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.






## జగన్నాథపురం పాఠశాలలో గణిత శాస్త్ర కోవిధుడు రామానుజన్ జయంతి వేడుకలు

తర్లుపాడు మండలంలోని జగన్నాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాడు భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి వేడుకలను (జాతీయ గణిత దినోత్సవం) ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు నాయకత్వం వహించారు.ముందుగాశ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించిప్రధానోపాధ్యాయులు జగన్ బాబు మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో ప్రపంచంగర్వించదగ్గ ఆవిష్కరణలుచేసినమహనీయుడు రామానుజన్ అని కొనియాడారు.ఎటువంటి అధికారిక శిక్షణ లేకుండానే క్లిష్టమైన సిద్ధాంతాలను, సమీకరణాలను రామానుజన్ సాధించారని వివరించారు.ప్రసిద్ధ సంఖ్య 1729 వెనుక ఉన్న విశిష్టతను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించి, వారిలో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించారు.ప్రతి విద్యార్థి రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.శ్రీనివాస రామానుజన్ జీవితం మరియు ఆయన సాధించిన అద్భుతమైన విజయాల గురించి లోతైన అవగాహన కల్పిస్తుంది అని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలు యం అనూష పాల్గొన్నారు


## రెడ్ క్రాస్ కు హెపటైటీస్ వాక్సిన్ సమకూర్చుతా -ఆర్డీ విల్సన్

**కావలి రెడ్ క్రాస్ ను సందర్శించిన ఏపీ తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్**

కావలి

కావలి రెడ్ క్రాస్ కు కామెర్ల వ్యాధిని నిరోదించే హెపటైటిస్ వాక్సిన్ సమకూర్చుతానని, ఆ వాక్సిన్ ను సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్ కోరారు. సోమవారం అయన కావలి రెడ్ క్రాస్ ను సందర్శించి, అక్కడ నిర్వహించే సేవల గురించి రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి శ్రీహరిరావు ఆహ్వానం మేరకు విజయవాడలోని ఏపీ రెడ్ క్రాస్ ప్రధాన కేంద్రాన్ని సందర్శించానని, ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, వైస్ చైర్మన్ పి రామచంద్రరాజు





కావలి రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారని అన్నారు. తనవంతుగా కావలి రెడ్ క్రాస్ కు సహకరిస్తానని అన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ తో మాట్లాడి ప్రభుత్వాపరంగా కొన్ని సదుపాయాలు అందేవిధంగా ప్రయత్నిస్తానని అన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు, సిబ్బంది ఆర్డీ విల్సన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, బీజేపీ నేతలు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, కె బ్రహ్మానందం, అంచిపాకు కమల, మందా కిరణ్ కుమార్, జలదంకి ఎంపిటిసి కె మాధవరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు.

కడియం
పరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి సంక్షేమ పథకాల ద్వారా పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అభినందనీయులని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం కడియం లో గిరజాల బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన 17 మెడికల్ కాలేజీల చిత్రపటాలను ప్రదర్శిస్తూ, అరటి పళ్ళు మరియు పువ్వులతో జగన్ చిత్రపటాన్ని వినూత్నంగా తీర్చిదిద్ది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.పేద విద్యార్థికి సైతం వైద్య విద్య అందాలనే సదుద్దేశంతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చెయ్యాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వేణు డిమాండ్ చేశారు. అనంతరం వైసిపి కార్యకర్తలు అభిమానులు మధ్య భారీ కేక్ కటింగ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా చిలుకూరిమాస్టారు.

కడియం

యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా కడియం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు , సీనియర్ యూనియన్ నాయకులు చిలుకూరి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నూతన కౌన్సిల్ ఎంపిక ఆదివారం రాత్రి తాళ్లపూడి మండలం బల్లిపాడు లో జరిగింది. జిల్లా నూతన కార్యవర్గంలో భాగంగా శ్రీనివాసరావును మరోసారి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శ్రీనివాసరావు ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక పత్రికా ఉపసంపాదకులుగా కూడా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస్ ఎంపిక పట్ల యుటిఎఫ్ నేతలు సతీష్ రెడ్డి, పితాని సత్యనారాయణ, గండి స్వామి ప్రసాద్, ఆకుల వీర్రాజు అభినందనలు తెలిపారు.



# శ్రీ సత్యదేవా జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుకలు

అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 22 : అన్నవరం స్థానిక శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యదేవా జూనియర్ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.వెంకట్ ప్రసంగిస్తూ ప్రతి మనిషి జీవితంలోను గణితం యొక్క ప్రాధాన్యత ఎంతగా సంతరించుకుందో తెలుపుతూ రామానుజన్ భారత గణిత శాస్త్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకులు కొండబాబు ప్రసంగిస్తూ రామానుజన్ జీవిత చరిత్రను, ఆయన గణిత శాస్త్రానికి అందించిన సేవలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సివిక్స్ అధ్యాపకులు సుంకర వరప్రసాద్, బోటని అధ్యాపకురాలు మణి మరియు బైపీసీ విద్యార్థిని యశస్విని ప్రసంగించి రామానుజన్ జీవిత చరిత్రను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానంతరం గణిత అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# లిటిల్ స్టార్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 22 : పిఠాపురం స్థానిక ఇంధిరనగరంలో లిటిల్ స్టార్స్ రూరల్ డవలెప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ టి.కామేశ్వరరావు (కరుణ్ రాజు) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ చలికాలంలో వృద్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్నమని, ఈ సంవత్సరం చలి చాలా ఎక్కువగా వున్నందున ఇంధీరానగర్ లో వున్న వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశామని, ఈ రగ్గులు భీమ్ నగరంలో నివాసం ఉంటున్న రాజు ఫ్యామిలీ స్పాన్సర్ చేశారని, ఇంకా అనేక ప్రాంతాల్లో ఉన్న వృద్ధులకు, పేదలకు రగ్గులు పంపిణీ చేయాలని ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాకరించిగలరని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో పాస్టర్ సి.హెచ్.ప్రసాద్ సామ్యేల్, లిటిల్ స్టార్స్ రూరల్ డవలెప్మెంట్ ట్రస్ట్ ట్రెజరర్ టి.షాలేమ్ రాజు, ట్రస్ట్ డైరెక్టర్ టి.బ్యూలా గ్రేస్, సి.హెచ్.అన్నమణి, సి.హెచ్.గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.



# గౌరీ నాయుడుకు గోదావరి సాహితీ పురస్కారం

## - సత్కరించిన రాజమహేంద్రవరం ప్రముఖులు

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 22 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో నిర్వహించిన విశ్వ సాహితీ మహోత్సవంలో పిఠాపురం యువ సాహితీవేత్త, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, పిఠాపురం మహారాజా కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కిలారి గౌరీ నాయుడు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాతీయ కవి సమ్మేళనంలో పాల్గొని కవితా పఠనం చేశారు. సామాజిక చైతన్యానికి కందుకూరి వీరేశలింగం సాహిత్యం ద్వారా చేసిన కృషి అనే అంశంపై ఆత్మీయ ప్రసంగం చేశారు. అలాగే కందుకూరి వీరేశలింగం ప్రభుత్వ కళాశాలలో మానవీయ శాస్త్రాలను చదువుతున్న విద్యార్థులకు పుస్తక పఠనం ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా వివరించారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళారంగాలలో గౌరీనాయుడు చేస్తున్న కృషిని రచయిత్రి రమా దేవి సభకు పరిచయం చేశారు. ముగింపు సభలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, విశ్వసాహిత్య కళావేదిక గౌరవ అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ డిపార్ట్మెంట్ సీఈఓ మల్లికార్జునరావు, కందుకూరి వీరేశలింగం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపాణ్యం, కళాశాల ద్వితీయ భాషల విభాగ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరావు, రాజమహేంద్రవరం సాహిత్య రంగ ప్రముఖులు తదితరులు గౌరీ నాయుడుని ఘనంగా సన్మానించి సత్కరించారు. సంఘసంస్కర్త, తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు, స్త్రీల విద్య కోసం ఉద్యమించిన మహోన్నత వ్యక్తి కందుకూరి వీరేశలింగం నడయాడిని నేలపై సత్కారం జరగడం జీవితంలో మరుపురాని సన్నివేశంగా మిగిలిపోతుందని గౌరీ నాయుడు ఆనంద వ్యక్తం చేశారు. భాష, సాహిత్య, సంస్కృతి అభివృద్ధిని కాంక్షించి సాహిత్యం ద్వారా గౌరీ నాయుడు చేస్తున్న సాహిత్య కృషిని అభినందిస్తూ సాహితీ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# నిండు జీవితానికి రెండు చుక్కలు



అన్నవరం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 22 : జాతీయ పల్స్ పోలియో ప్రోగ్రాం కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.నరసింహ నాయక్ ఆదేశాలు అనుసరించి ఏవి నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు టిడిపి సీనియర్ అధినేత యనమల నాగేశ్వరరావు సచివాలయం నందు గ్రామ సర్పంచ్ కొయ్యా జగదీశ్వరి మరియు పిఈ చిన్నాయపాలెం నందు టిడిపి నేత ఆత్మ కమిటీ ఛైర్మెన్ నరహరశెట్టి సూర్య ప్రకాష్ మరియు వడ్డీ రాంబాబు మరియు జనసేన నాయకులు పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లలందరికీ జాతీయ పల్స్ పోలియో ప్రోగ్రాంలో భాగంగా ఏవి నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవికుమార్ పర్యవేక్షణలో డాక్టర్ భారతీ ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ యనమల నాగేశ్వరరావు పిల్లలకు పోలో చుక్కలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భారతి మాట్లాడుతూ ప్రతి ఒక కుటుంబ యజమాని మీ కుటుంబంలోని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరకు ఈ పోలీయో చుక్కలు వేయించాలని, దీనివల్ల భవిష్యత్తులో పిల్లలు పోలియో వ్యాధికి గురి కాకుండా చూడవచ్చని మరియు మీరు అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఒకవేళ ఏ కారణం వలనైనా, ఏ పరిస్థితుల్లోనైనా ఈ రోజు చుక్కలు వేయించడం కుదరని వాళ్ళు వైద్య సిబ్బంది 22, మరియు 23 తేదీలు యందు గృహ సందర్శనముల ద్వారా వచ్చినప్పుడు తప్పక పోలియో చుక్కలు వేయించాలని ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల భవిష్యత్తు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవి సీనియర్ టిడిపి అధినేత, నగరం ఆసుపత్రి సిబ్బంది మరియు పి ఈ చిన్నాయపాలెం టిడిపి మరియు జనసేన నాయకులు మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్ చేతుల మీదగా "ఆర్.కె దీక్ష" చిత్ర నూతన పోస్టర్ లాంచ్

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 22 : ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బి.ఎస్.రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్సాఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం ఆర్.కె దీక్ష. తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా చిత్ర ప్రముఖుల చేతుల మీదగా ఈ చిత్ర నూతన పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత పితాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ "అందరికీ నమస్కారం. ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మా చిత్ర ప్రెస్స్ మీట్ కు ఆహ్వానించిన వెంటనే వచ్చి మాకు సపోర్ట్ చేసిన ప్రసన్న కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అన్న ఎన్టీఆర్ 50 సంవత్సరాల క్రితం చేసిన దీక్ష అనే టైటిల్ తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రావడం గర్వంగా అనిపిస్తుంది. ఇప్పటికే ఇనేక సినిమాలు తీసాను. కాని కొన్ని సంవత్సరాల నుండి లీజు పద్ధతిలో సినిమాలు థియేటర్లలో నడపడం వల్ల చిన్న సినిమాలు, నిర్మాతలు చాలా ఇబ్బంది పడ్డారు. దీనిని కచ్చితంగా అరికట్టే మార్గంలో ప్రసన్న కుమార్, తదితరులు ప్రయతిస్తున్నారు. చిన్న నిర్మాతలకు డిజిటల్ చార్జెస్ మరింత భారంగా మారింది. గతంలో ఇలా ఉండేది కాదు, ప్రస్తుతం దోపిడి పెరిగిపోయింది. ఇలాగే ముందుకు కొనసాగితే సినిమాలు చేయడం కష్టం అవుతుంది. ఇప్పటికి అయినా ఈ సినిమాతో డిజిటల్ ఛార్జ్ లు తగ్గించాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో జవాన్లపై ఒక పాట ప్రత్యేకంగా ఉండబోతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న నిర్మాతలు ఆలోచించుకొని ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నాను. సినిమాలో ఎన్నో అద్భుతమైన అంశాలు ఉంటాయి. నటీనటులకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను. దీక్ష సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. సమర్పకులు డి.ఎస్.రెడ్డి



మాట్లాడుతూ "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. దీక్ష అనే చిత్రంలో నటీనటులు ఎంతో ఉత్సాహంగా నటించి సినిమాలో చేశారు. మనిషికి ఉండే పట్టుదల, భక్తి వంటి అంశాలను తీసుకుని చేశారు. చిత్రం కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అన్నారు. నటుడు కిరణ్ మాట్లాడుతూ "వేదికను అలంకరించిన అందరికీ నా నమస్కారం. దీక్ష చిత్రంలో హీరోగా నటించినందుకు గర్వంగా ఉంది. ఎన్నో విషయాలలో బిజీగా ఉండే రామకృష్ణ గారు అన్ని బాధ్యతలు నిర్వహిస్తూ ఈ సినిమా చేయడం గొప్ప విషయం. మా సినిమాకు అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సినిమాలో పని చేసిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అన్నారు. నటి అక్సా ఖాన్ మాట్లాడుతూ "అందరికి నమస్కారం. ఈరోజు మా దీక్ష చిత్ర పోస్టర్ లాంచ్ విడుదలకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు. సినిమా కోసం ఎంతో కష్టపడి అందరం కలిసి పని చేశాము. నాకు అవకాశం ఇచ్చిన రామకృష్ణ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా ద్వారా ఎంతో మంది చిత్ర పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. నటీనటులు, సంకేత నిపుణులు అద్భుతంగా కష్టపడి ఈ సినిమా కోసం పని చేశారు. నటి తులసి మాట్లాడుతూ "అందరికి నమస్కారం. నాకు సినిమాలో అవకాశం ఇచ్చిన రామకృష్ణకి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ సినిమాలో జవాన్ పాట ప్రత్యేకం. మా సినిమాను అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అన్నారు. గురు రాజ్ మాట్లాడుతూ "ఈ



కార్యక్రమానికి వచ్చిన అందరికీ నమస్కారం. నేను సినీ పరిశ్రమకు ఎప్పుడో వచ్చాను. ఇండస్ట్రీలో ప్రస్తుతం పరిస్థితులు గతంలో ఉన్నట్లు లేవు. చాలా కష్టమైన సమయం నడుస్తుంది. నేను సినిమాలు మొదలు పెట్టిన సమయంలో అడ్వాన్స్ డబ్బు ఇవ్వడానికి వచ్చేవారు. ఇప్పుడు అంతా మారిపోయింది. థియేటర్లకు అద్దెలు కట్టుకుని కూడా సినిమా నడపడం కష్టం అవుతుంది. నిర్మాతలు నష్టపోతున్నారు. కాబట్టి ఇకపై ఈ వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్నాను. దానికి కష్టపడుతున్న ప్రసన్న కుమార్ కు ధన్యవాదాలు. దీనికి నిర్మాతలు అంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. ఆర్.కె దీక్ష చిత్రం అందరికీ మంచి పేరుతో పాటు, కాసులు బాగా రావాలని కోరుకుంటున్నాను" అన్నారు. సాయి వెంకట్ మాట్లాడుతూ "ఎన్టీఆర్ సినిమా పేరు మీదగా ఆర్.కె దీక్ష పేరు పెట్టడం ప్రత్యేకం. చిన్న సినిమాలతో ఇక్కడికి వచ్చి ఎంతోమంది పెద్దగా ఎదిగారు. వారు చిన్న సినిమాలకు, చిన్న నిర్మాతలకు సపోర్ట్ గా నిలవాలి. దానికి కృషి చేస్తున్న ప్రసన్న కుమార్ కి ధన్యవాదాలు. చిన్న సినిమాలకు ప్రస్తుతం ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి, వాటిని అరికట్టాలి. వీటిని తట్టుకుని రామకృష్ణ గారు సేవ మార్గంలో ఒక ప్యాషన్ తో సినిమాలు చేస్తున్నారు. ఈ సినిమాలో నటించిన అందరికీ ఆల్ ది బెస్ట్. ఆర్.కె దీక్ష చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... "ఎన్టీఆర్ గారి చిత్ర పేరును తీసుకుని ఆయన ఆశయాలతో ఆర్.కె దీక్ష సినిమాను



తీయడం జరిగింది. అటువంటి గొప్ప ఆలోచనతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. నటి అక్సా ఖాన్ ఈ చిత్ర ప్రమోషన్స్ లో ఉత్సాహంగా పాల్గొనడం హర్షించదగిన విషయం. ప్రస్తుతం చిన్న సినిమాల మనుగడకు చాలా కష్టంగా ఉంది. దాసరి నారాయణరావు గారు చిన్న సినిమాలకు సపోర్ట్ చేస్తూ, టికెట్ ధరలు తక్కువలో ఉండాలని కోరుకునేవాళ్ళు. ప్రస్తుతం ఆ పరిస్థితులు కనిపించడం లేదు. అందరూ బావుండాలి, అందులో మనం ఉండాలి అనుకోవాలి. డిజిటల్ ఎంతో అధిక ధరలతో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రామకృష్ణ ఇటువంటి పరిస్థితులలో కూడా సినిమాలు చేయడం అభినందించదగిన విషయం. వివిధ రంగాల నుండి వచ్చిన వారు ఈ సినిమా కోసం పని చేశారు. గతంలో ఎన్టీఆర్, ఎఎన్ఆర్ వంటి వారు సినీ పరిశ్రమకు ఎంతో సపోర్ట్ చేశారు. అందరూ అలాగే చేయాలని కోరుకుంటున్నాను. చిన్న సినిమాలు బ్రతకాలి, అప్పుడే అందరూ బావుంటారు. రామారావు ఆశీస్సులతో ఆర్.కె దీక్ష చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నటీనటులు : కిరణ్, అక్స ఖాన్, అలేఖ్య రెడ్డి, తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ తదితరులు. సాంకేతిక బృందం : దర్శక నిర్మాత : డా. ప్రతాని రామకృష్ణ గౌడ్, సమర్పకులు : డిఎస్ రెడ్డి, బ్యానర్స్ : ఆర్ కె ఫిలిమ్స్, సిద్ధ క్రియేషన్స్, సంగీతం : రాజు కిరణ్, ఎడిటర్ : మేఘన శ్రీను, ఫైట్స్ : రవి, డాన్స్ : ఆనంద్, పిఆర్ఓ : మధు విఆర్.





Sreemitra TOWNSHIPS PVT. LTD. NCD MUKUNDA JEWELLERY BHAMA EMPORIO VIYARA Shreenija
OUR PARTNERS
FNCC MERA HOARDINGS సింహగర్జన PRACHARAM MEDIA


# సామాజిక వేత్తలకు అవార్డుల బహూకరణ అభినందనీయం

- ప్రముఖ సినీ డైరెక్టర్ & ప్రొడ్యూసర్ జె.ఎన్.రాజేంద్ర



నరసరావుపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 22 : సామాజికవేత్తలకు అవార్డుల బహూకరణ అభినందనీయమని ప్రముఖ సినీ దర్శకులు, ప్రొడ్యూసర్ జె.ఎన్.రాజేంద్ర అన్నారు. ఆదివారం ప్రముఖ నిర్మాత మాదాల నాగూర్ ఆధ్వర్యంలో మనం ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ 24 క్రాఫ్ట్స్ వారి ఆశీస్సులతో, మన కళాక్షేత్రం %d% ఆర్ట్ కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెండితెర ఆణిముత్యాలకు గౌరవ సన్మాన మహోత్సవం హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా వెండితెర ఆణిముత్యాలు, కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు అవార్డులు పొందుతున్న వారంతా ఈ అవార్డు దృష్టిలో పెట్టుకుని, వారి సేవలు మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షించారు.

**- విశ్వజననికి అపూర్వ పురస్కారం**

ఉభయ తెలుగు రాష్ట్రాలలో విశ్వజనని ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సామాజిక కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన సామాజికవేత్త, పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన బొగ్గరపు బ్రహ్మానందాన్ని సినీనటి ఊర్వశి పటేల్, జె.ఎన్.రాజేంద్ర, మాదాల నాగూర్, శ్రీనివాసరావు గుప్త, రంజిత్ లు ఘనంగా సన్మానించి జ్ఞాపిక, శాలువతో సన్మానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనేకమంది సినీ నటులు, నిర్మాతలు, దర్శకులతో పాటు నిర్మాత కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com


28th
DEC 2025
20 POSTS
PRODUCERS SECTOR COUNCIL
CHADALAWADA, C KALYAN, PRASANNA'S
MANA PANEL
Telugu Film Chamber Election
S.N: 1
Ammiraju Kanumilli
S.N: 2
Babji CH VSN
S.N: 5
CHOWDARY YVS CHOWDARY
S.N: 7
Gururaj A
S.N: 8
KALYAN C (KALYAN)
S.N: 9
KESAVARAO PALLI
S.N: 10
Kotibabu Y
S.N: 14
Lakshmikanth Reddy P (PLK Reddy)
S.N: 15
Lakshmi Karuna Natti
S.N: 19
Mohan Vadlapatla
S.N: 21
Padmini N (Nagulapalli)
S.N: 23
Prasanna Kumar Tummala
S.N: 26
Ramakrishna Goud Prathani (RK Goud)
S.N: 30
Rama Satyanarayana Tummalapalli
S.N: 31
Ramesh Babu Valluripalli
S.N: 35
Ravichand Yelamanchi
S.N: 42
Srinivasa Rao Chadalawada
S.N: 44
Srinivasa Rao Vajja
S.N: 49
Surender Reddy Yeluru
S.N: 51
VM Kishore Poosala
ELECTION DATE: 28 DEC 2025 | TIME: 8:00AM - 1:00PM


ALLU ARAVIND
DAGGUBATI SURESH BABU
DIL RAJU
SUPPORTING
PROGRESSIVE PANEL
PRODUCERS EXECUTIVE COMMITTEE CONTESTANTS
EVM NO : 1
ABHISHEK AGARWAL
EVM NO : 3
ASHOK KUMAR KOLLA
EVM NO : 4
BAPINEEDU B
EVM NO : 9
KRISHNA PRASAD SIVALENKA
EVM NO : 12
LEELA DAMODAR PRASAD K(DAMU)
EVM NO : 17
NAGA VAMSI SURYADEVARA (SITHARA VAMSI)
EVM NO : 20
RAMA RAO K S
EVM NO : 24
RAVI KISHORE P V (SRAVANTHI RAVI KISHORE)
EVM NO : 26
RAVISHANKAR YALAMANCHILI (MYTHRI RAVI)
EVM NO : 28
SAMBASIVA RAO J
EVM NO : 29
SESHU PRIYANKA CH (CHALASANI PRIYANKA DUTT)
EVM NO : 33
VENKATA RAMANA REDDY V (DIL RAJU)
*Please carry your Chamber ID for voting
Polling Date : 28-12-2025, Sunday
Time : 8.00 AM to 1.00 PM
Place: Telugu Film Chamber of Commerce (TFCC),
1st Floor, Film Nagar Housing Society Bldg., Hyderabad – 500 096.